క్లుప్తంగా

ఫ్యాన్ల బహూకరణ



జనగామ : జనగామలోని ధర్మకంచ 13వ వార్డులో ఉన్న డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ కమిటీ హాల్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త రామిని హరీష్ 10 ఫ్యాన్లను శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న రామిని హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మే డేను విజయవంతం చేయాలి

జనగామ రూరల్: కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని వాడవాడలా మేడే జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించుకోవాలని బీకేఎంయూ నాయకుడు మంగళంపల్లి జనార్దన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. కార్మికులను చైతన్యం చేసి రాబోయే రోజుల్లో ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు.

నిధుల మంజూరుకు హామీ



జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ)లో మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు నేతృత్వంలో మహిళా సంఘాల సభ్యులు హన్మకొండలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో ఆయనను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యుల విజ్ఞప్తి మేరకు భవన నిర్మాణానికి త్వరలో రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తానని కడియం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్ కొత్త సాంబరాజు, వార్డు సభ్యులు ముచ్చర్ల రజిత రాజు, యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మడిశెట్టి కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మండల, చుట్టు పక్కల గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రావు, కనుకయ్య, వెంకటేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

బచ్చన్నపేట : మండలంలోని కట్కూర్, వంగ సుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామంలోని దుర్గామాత ఆలయాల వద్ద ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి తన నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకుల బావండ్ల కృష్ణంరాజు, సర్పంచ్ కోనేటి స్వామి, ఉప సర్పంచ్ చవాన్ నరేష్, నాయకులు మూసిని బాబు, రాంబ్రహ్మం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నేలరాలిన మామిడికాయలు

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పలు మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. వారం క్రితం వరుసగా కురిసిన వడగళ్ల వర్షానికి వరి పంటలు మొత్తం నేల పాలయ్యాయి. వ్యవసాయ అధికారులు పంట నష్టం వివరాలను వెంటనే సేకరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట : మండలంలోని పడమటికేశ్వాపూర్, వంగ సుదర్శన్‌రెడ్డినగర్ గ్రామాల్లో దుర్గామాత ఆలయానికి గ్రామస్తులందరూ శనివారం ఘనంగా బోనాలను చేశారు. ఉత్సవాల సందర్భంగా ముందస్తుగా ఆయా కులస్తులు తమ కులదైవాలకు బోనాలను చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో యజ్ఞాలను కాల్చి హోమాలను నిర్వహించారు. ఆలయం వద్ద రాత్రి వేళ దుర్గామాత కథాపురాణాలను చెప్పి, దుర్గామాత కల్యాణం నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు బోనాలతో రాత్రిళ్లు అక్కడే ఉన్నారు. ఆదివారం గ్రామస్తులు అందరూ వన భోజనాలకు వెళ్తారన్నారు. ఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గిద్దెల రమేష్, కోనేటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజర్‌పై సభ్యుల అసహనం

నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోం
- ఎంపీపీ జ్యోతి



మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి



అధికారులు లేక వెలవెలబోయిన మండల సభ

కొడకండ్ల : మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలు జారీ చేస్తామని ఎంపీపీ జ్యోతి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సభకు 18 శాఖల అధికారులకు కేవలం ఏడుగురు మాత్రమే హాజరవడంపై ఎంపీపీతో పాటు సభ్యులంతా అసహనం వ్యక్తం చేశారు. మూడు నెలలకోసారి నిర్వహించే మండల సభకు అధికారులు హాజరుకాకుంటే ఎలా అని అన్నారు. సభకు అధికారులు తప్పక సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని లేనిచో చర్యలు తప్పవని ఎంపీపీ హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్న విషయంపై చర్యలు తీసుకోవాలని, కార్డుదారుల వేలిముద్రలు వేయించుకొని రూ.6కు లబ్ధిదారుల నుంచి కొంటూ రూ.8కి దళారులకు డీలర్లే విక్రయిస్తున్నారన్నారు. పక్కదారి పట్టకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య, రామవరం ఎంపీటీసీ చెంచు మణెమ్మ కోరారు. తహసీల్దార్ చంద్రమోహన్ స్పందిస్తూ పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటామని త్వరలోనే ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ డీలర్లతో సంయుక్త సమావేశం నిర్వహిస్తానని చెప్పారు. అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు అప్రమత్తమై ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమస్యలుంటే తన దృష్టికి తేవాలని తహసీల్దార్ సూచించారు. సమావేశానికి మండలంలో 21 జీపీలకు కేవలం ఇద్దరు సర్పంచ్‌లు మాత్రమే హాజరుకావడంపై ఎంపీపీ, ఈజీఎస్ డైరెక్టర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వీరసోములు, ఎంపీడీఓ సురేందర్‌నాయక్, డాక్టర్ హరికృష్ణ, పీఆర్ ఎఈ హరికృష్ణ, ఎఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలకు సహకరించాలి



బుక్కులను అందజేస్తున్న చైర్మన్ సంపత్‌రెడ్డి

చిల్పూరు: ఏళ్లుగా ఆదరణకు నోచుకోకుండా ఉన్న నూతన బొడ్రాయి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉత్సవ కమిటీ చైర్మన్ గంగుల సంపత్ రెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లిలో శనివారం దేవోజీతండాలో సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో ఉత్సవాల బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. జూన్ 7, 8, 9న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ రవీందర్, ఉప సర్పంచ్ కంకటి రాజన్న, గౌరవ అధ్యక్షులు రావులపల్లి చంద్రమౌళి, బబ్బుల సోమలింగం, శ్యాంప్రసాద్, కండ్లకోలు శ్రీనివాస్, గొడుగు కొంరయ్య, పున్నం చందర్, మట్ట యాదగిరి, రవీంద్రచారి, రచ్చ రవీందర్, పాల్గొన్నారు.

కోమళ్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1996–97 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన నాటి బాల్య స్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. జీవితంలో మధురానుబూతులను పంచుకున్నారు. శనివారం అదే పాఠశాలకు చేరుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. విద్యావంతులుగా తీర్చిదిద్ది ఎదుగుదలకు కారకులైన గురువులు నెల్లుట్ల రాధకిషన్‌రావు, పండిట్ శేశబట్టర్, పెండ్లి సత్తిరెడ్డి, రమేష్, మల్లారెడ్డి, బాలమల్లు, కలీంముల్లాలను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొన్న ఇన్నోవా..ఇద్దరికి గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మోటార్ బైక్‌ను ఇన్నోవా వాహనం ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సీఐ రాఘవేందర్, ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఘన్‌పూర్‌కు చెందిన తాపీ మేస్త్రీలు నీరటి యాదగిరి, జీడి యాదగిరి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై చిల్పూరు మండలం దేశాయి తండాకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద వారు యూటర్న్ తీసుకుంటుండగా హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఇన్నోవా వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసున్న సీఐ, ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. యాదగిరి కుమారుడు జీడి రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తికి గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్‌పై ఉన్న రెయిలింగ్ దాటుతుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి ఒకరు గాయపడ్డ సంఘటన శనివారం జరిగింది. మండలంలోని ఇప్పగూడెంకు చెందిన సత్యనారాయణ వ్యక్తిగత పనుల నిమిత్తం హన్మకొండ వెళ్లి తిరిగి ఘన్‌పూర్‌కు వచ్చాడు. ఈ క్రమంలో స్థానిక బస్టాండ్ సమీపాన డివైడర్ పై ఉన్న రెయిలింగ్ దాటుతుండగా రోడ్డుపై పడ్డాడు. ఈ ఘటనలో అతని ముఖంపై స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

కిరాణాషాపులో చోరీ

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో వివేకానంద చౌరస్తా వద్ద సన్నీ కిరాణాషాపులో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.7వేలు అపహరించిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. షాపు యజమాని మోదం సత్యనారాయణ కథనం ప్రకారం.. రోజూ మాదిరిగానే సత్యనారాయణ తన కిరాణాషాపును శుక్రవారం రాత్రి బంద్ చేసుకుని వెళ్లాడు. తిరిగి శనివారం ఉదయం షాపు తీసేందుకు వెళ్లేసరికి షాపులో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు షాపు వద్దకు చేరుకుని పరిశీలించారు. షాపులోకి వెళ్లి చూడగా కౌంటర్‌లో ఉన్న నగదు రూ.7వేలు దొంగిలించినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

రెండో రోజు జేపీఎస్‌ల సమ్మె



కొడకండ్ల : పిల్లలతో శిబిరంలో కార్యదర్శులు



రఘునాథపల్లి : మాట్లాడుతున్న సర్పంచ్ మల్లేష్

కొడకండ్ల : జేపీఎస్, ఓపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెను శనివారం రెండోరోజు కొనసాగించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట మహిళ కార్యదర్శులు తమ పిల్లలతో వచ్చి దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమేశ్వర్, తండ అభిలాష్, జ్యోతి, బయ్యన్న, రేణ, వంశీధర్, సందీప్, పాల్గొన్నారు.

రఘునాథపల్లి: పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శనివారం నాటికి రెండో రోజుకు చేరింది. సమ్మెకు వెళ్లి సర్పంచ్ కొయ్యడ మల్లేష్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. సంఘీభావం తెలిపిన వారిలో కోమళ్ల సర్పంచ్ బొల్లపల్లి మంజుల, నాయకులు మేకల నరేందర్, మండికంటి మధు, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు కవిత, జ్యోతి, శివాజీ ఉన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, భాస్కర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శని వారం రెండో రోజు సమ్మె కొనసాగించారు. సంఘం మండల అధ్యక్షుడు ప్రశాంత్ ఆచార్య మాట్లాడుతూ పలు సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని హెచ్చరించారు.రాధాకృష్ణ, కిరణ్‌కుమార్, కోశాధికారి సతీష్‌రెడ్డి, కార్యదర్శులు కర్ణాకర్, రాజశేఖర్, రేవతి. కవిత, రుబీనా, పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యం కావాలి

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా రజకుల హక్కుల సాధన కోసం ఐక్యం కావాలని రజక సంఘం జిల్లా నాయకుడు గండిపెల్లి యాకయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభలకు మండలం నుంచి పెద్దఎత్తున తరలివెళ్లారు. తరలిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు రెడ్డి రాజుల రమేష్ (దేవరుప్పుల), నాయకులు ఎల్లప్ప, బోనగిరి యాకస్వామి, కొండయ్య, యాదగిరి, నారాయణ, భిక్షపతి, శ్రీకాంత్ , అశోక్, ఉమా, జయమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంలో యువజనులు కీలకం

దేవరుప్పుల : బీఆర్‌ఎస్ బలోపేతానికి యువజనుల పాత్ర కీలకమని ఆ విభాగం మండల అధ్యక్షుడు నవీన్‌నాయక్ అన్నారు. శనివారం మండల బీఆర్‌ఎస్ కార్యాలయంలో మే 2 న పాలకుర్తిలో తలపెట్టిన యువజన, సోషల్ మీడియా నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన విజయవంతం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై బీజేపీ, కాంగ్రెస్ చేసే విష ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ మంత్రి దయాకర్‌రావు నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు గుండె రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్ నాయక్, దాసగాని భరత్, యువజన నాయకులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

కొడకండ్ల : చివరిగింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అధైర్యపడొద్దని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, నర్సింగాపురం సర్పంచ్ దండెంపల్లి శ్రీలతలు అన్నారు. శనివారం గ్రామంలోని ఐకెపీ కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. బీజేపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ అర్థంలేని విమర్శలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా సీఎం కేసీఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ కప్పల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'భట్టి' పాదయాత్రతో కార్యకర్తల్లో ఉత్సాహం

చిల్పూరు : సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దమీది సురేష్, మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లిలో నిర్వహించిన భట్టి పాదయాత్రపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆదుకునే కాంగ్రెస్ ఉందని ప్రజలకు పూర్తి స్థాయిలో అర్థమైందన్నారు. సమావేశంలో దేవి తిరుపతిరెడ్డి, ఊమ్లానాయక్, దుర్గాప్రసాద్, ఉప్పలయ్య, బుచ్చయ్య, బాలరాజు, యాదిరెడ్డి, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

దేవరుప్పుల : మండలంలోని కడవెండికి చెందిన చేనేత కార్మికుడు చెన్నూరు కొండయ్య అకాల మరణం పొందగా ఆ కుటుంబానికి స్థానిక నవ యువత యూత్ అసోసియేషన్ రూ.16500 ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ నగేష్, అధ్యక్షుడు మారోజు కృష్ణ చారీ, బస్వ అజయ్, సమ్మన్న, ఖాదర్, ఉన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ ఆర్థికసాయాన్ని అందించారు. శనివారం గ్రామంలో ఇళ్లు కూలిన ఆవుల రాజయ్య, జక్కుల లింగంలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందించారు. అనంతరం మాట్లాడుతూ పేద వర్గాలను ఆదుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గొల్లపల్లి ఆంజనేయులు, నాయకులు గొల్లపల్లి మల్లేశం, మల్లేశం, వీరేశం,రాజు, తిరుపతి, రాజయ్య, మల్లయ్య, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలోని లింగంపల్లికి చెందిన కండ్లకోలు రమేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలియగానే సర్పంచ్ ఏదునూరి రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సత్తయ్య, రమేష్, శంకర్, కొంరయ్య ఉన్నారు.

పగటి వేషగాళ్ల ప్రదర్శన



దేవరుప్పుల : పురాతన కులవృత్తి ఆచారం మేరకు పగటివేషగాళ్ల కళాకారులు శనివారం మండల కేంద్రంలో ప్రదర్శన చేపట్టారు. కళాకారుల బృందం ప్రతినిధి శిరువాటి యాదగిరి మాట్లాడుతూ వంశపారమైన వృత్తి భావితరాలకు మా పెదల్లు విస్తరింపజేసినట్టు తాము తమ పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు కులవృత్తిని నేర్పుతున్నామన్నారు. మూడు రోజుల ప్రదర్శనతో గ్రామస్తులు ఇచ్చే నజరానాలు తమ కుటుంబాల పోషణకు ఉపయోగపడుతాయన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహం ఊరేగింపు

జఫర్‌గఢ్ : జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డెగూడెంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు చేపట్టిన ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి జలాధివాసం యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బొడ్రాయి నుంచి జఫర్‌గఢ్ మీదుగా మంగళవాయిద్యాల మధ్య స్వామి ఊరేగింపు నిర్వహించారు.

వెలగని సెంట్రల్ టోల్ లైటింగ్



దేవరుప్పుల : జనగామ–సూర్యాపేట రహదారి రోడ్డు విస్తరణ జరిగి టోల్ వసూలు చేస్తున్నా స్థానిక సెంట్రల్ టోల్ లైటింగ్ ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండేళ్ల పైచిలుకు టోల్ వసూలు చేస్తున్నా సదరు యంత్రాంగం ఇక్కడ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంలో వైఫల్యం పొందారు. మూడు నెలల కిందట ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లైట్లు ప్రారంభిస్తే మూన్నాళ్ల ముచ్చటగానే మిగిల్చాయి. సదరు నిర్వాహకులు తిరిగి మరమ్మతులు చేపట్టకపోవడంతో వీటీ గతీ ఇంతేనా అనీ ముక్కున వేలు వేసుకుంటున్నారు. శనివారం సంత అంధకారంలో కొనసాగడం కొసమెరుపు.

కనులపండువగా అమ్మవారి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

జనగామ : పట్టణంలోని వైశ్యభవన్ ప్రాంగణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం జనగామ ప్రముఖ సిద్ధాంతి శ్రీ మాన్ శ్రీ సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి, ప్రముఖ వేద పురోహితులు శ్రీమాన్ శ్రీ మేళ్లచెర్వు అప్పయ్యశాస్త్రీ, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగవ్య ప్రాశన, రక్షా బంధనం, ఋత్విగ్వరణము, మృత్సంగ్రహణము, అంకురారోపణము, ఆర్ఘ మథనం, అగ్ని ప్రతిష్ఠ, ద్వార తోరణ ధ్వజ కుంభ స్థాపనలు, చతుష్షష్ట్యుపచారములు, వేదేతిహాస పురాణ పారాయణములు, ఆదివాస హోమములు తదితర కార్యక్రమాలను ని ర్వహించారు. ఆదివారం వాసవీ కన్యాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని 101 గోత్ర నామాలతో ఏర్పాటు చేసిన 404 గుండాల వద్ద దంపతులతో కన్యకాపరమేశ్వరీ యజ్ఞం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్‌లతో పాటు జైన రమేష్, పుల్లూరి శ్రీనివాస్, తడకమల్ల నరసింహరావు, బిజ్జాల నవీన్‌గుప్తా, యాంసాని శ్రీనివాస్, కోకల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రలతో విజ్ఞానం



వల్మిడిలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

పాలకుర్తిటౌన్ : విహార యాత్రలతో విద్యార్థులు విజ్ఞానం పొందుతారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగాధిపతి చిర్ర రాజుగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పాలకుర్తి, వల్మిడి, బమ్మెర గ్రామాలను హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు సందర్శించారు. మూడు గ్రామాల్లోని టూరిజం, ఆధ్యాత్మిక కారిడార్ పనుల గురించి తెలుసుకున్నారు. ఆలయాల ప్రాచీన చరిత్రపై అవగాహన పెంపొందించుకున్నారు. పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్యశర్మ, వల్మిడి సర్పంచ్ కత్తి సైదులు, ఇతర ప్రతినిధులు విద్యార్థులకు వివిధ ఆధ్యాత్మిక అంశాలను వివరించారు. అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ పుస్తకాల్లో చదివిన అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు విహార యాత్ర దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహారెడ్డి, అధ్యాపకులు లింగయ్య, సదాశివ్, అధికారులు శ్రీనివాస్, రాములు, కుమార్, అశోక్, మార్గం సాయి సందీప్ తేజలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



జనగామ రూరల్: పెంబర్తిలో గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న తల్లులు, పిల్లలు

జనగామ రూరల్ : పౌష్టికాహారంతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎండీ నజీమ్ ఉన్నిసా అన్నారు. శనివారం మండలంలోని గానుగుపహాడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మెరుగైన ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల వయస్సుకు తగ్గ బరువు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పాల్గొన్నారు. పట్టణంలోని గుండ్ల గడ్డ, వెంకన్నకుంట, సత్రం కాలనీ మండలంలోని ఓబుల్‌కేశావాపూర్, పెంబర్తి పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు.

పాలకుర్తి : అంగన్‌వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారం లభిస్తుందని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ మల్లేశ్వరి, టీచర్ అరుణ అన్నారు. శనివారం మండలంలోని ఈరవెన్నులో అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సర్పంచ్ నిర్మల, వీఓ కోశాధికారి సంధ్య, పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రీస్కూల్ ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్, ఘన్‌పూర్ అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రీస్కూల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఈఓ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

చిల్పూరు : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, ఏదునూరి రవీందర్, ఎంపీటీసీలు సాదం నర్సింహులు, కంకటి రవీందర్ అన్నారు. మండలంలోని చిల్పూరు. లింగపల్లి, కృష్ణాజీగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అంగన్‌వాడీ టీచర్ల అధ్యక్షతన ప్రీ స్కూల్‌డే కార్యక్రమం నిర్వహించారు. సమావేశాల్లో ఉపసర్పంచ్‌లు మహేందర్, రాజన్న, సాదం రవి, మాజీ సర్పంచ్ వెంకటయ్య పాల్గొన్నారు.

తరిగొప్పుల : చిన్నారులను ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులను అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి భాగ్యలక్ష్మి, టీచర్లు పాల్గొన్నారు.

నర్మెట : ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్‌వాడీ టీచర్లు కుంటి రాంబాయి, బండి తార, చెక్కెళ్ల రజిత అన్నారు. అంగన్‌వాడీ పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మాతా శిశు సంక్షేమమే ధ్యేయంగా అంగన్‌వాడీ సిబ్బంది అంకితభావంతో సేవలందించాలని సర్పంచ్ దండెంపల్లి శ్రీలత అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశగాని సతీష్‌గౌడ్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సాహిత్య సంస్థతో సమన్వయం అవసరం



ఒప్పందపత్రం అందజేస్తున్న శైలజ

జనగామ రూరల్: విద్యార్థులు సాహిత్యరంగంలో ముందుండాలంటే సాహిత్య సంస్థల సమన్వయం విద్యాలయాలకు అవసరమని ఏబీవీ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకురాలు పి.శైలజ అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో జరసం (జనగామ రచయిత సంఘం) తెలుగు విభాగం ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమాలపై ఇరువురి సహకారంపై ఒప్పందం చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై. నర్సయ్య, జరసం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి, అధ్యాపకులు ఈశ్వర్, నర్సయ్య, రవిప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.